AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.50/2021/SP/TS** **Date: 09-11-2021**

# ఇంటింటా భగవాన్ బాబావారి 96వ జన్మదిన వేడుకలు:

ఆత్మీయ సాయి సోదర సోదరీమణులకు
ప్రేమపూర్వక సాయిరాం!

సర్వజ్ఞులు, సర్వశక్తిమయులు, సర్వవ్యాపకులైన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 96వ దివ్య అవతరణ వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందముగా, అంగరంగ వైభవంగా నిర్వహించడానికి భక్తకోటి సర్వం సిద్ధమైంది.

వివిధ ఆధ్యాత్మిక, విద్యా, సేవా కార్యక్రమాల నిర్వహణలో మనందరము భాగస్వాములమై సేవా సాధనలతో మన జీవితాలను పునీతము చేసుకోవడం సాక్షాత్తు అవతారమూర్తి ప్రేమకు నిదర్శనము.

ఒకసారి భగావాన్ బాబా వారు " అన్నిటికంటే గొప్ప అదృష్టం ఏమిటి ?" అని ప్రశ్నించారు. చాలా సమాధానాలు పిల్లలు చెప్పిన తర్వాత, భగవాన్ బాబావారు "అవతారమూర్తికి సమకాలీకులుగా జన్మించడం ఎంతో అదృష్టం. దానికి మించి, మానవాకారంలో ఉన్న సాక్షాత్తు అవతార పురుషుని గుర్తించగలగడం ఇంకా అదృష్టం. వారిని ప్రేమించడం మరీ అదృష్టం. వారు స్థాపించిన ఉద్యమములో ఒక పనిముట్టుగా సేవలు నిర్వహించడం మరీమరీ అదృష్టం" అని సెలవిచ్చారు.

అనుక్షణం ఇంటా, జంటా, వెంటా ఉండి సంరక్షిస్తున్న మన తల్లి, తండ్రి, గురువు, దైవము అయిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి 96వ జన్మదిన వేడుకలను అందరం కృతజ్ఞతగా, యథాశక్తి ఇంటిల్లిపాది మన గృహములలో కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో, ఇరుగు పొరుగు వారితో స్వామి ప్రేమను పంచుతూ అత్యంత భక్తి, శ్రద్ధలతో ఆనందముగా నిర్వహించుకుందాం.

మందిరములో/సమితిలో స్వామివారి జన్మదిన వేడుకలలో పాల్గొంటూ, మన గృహములలో కూడా స్వామివారి జన్మదినోత్సవమును ఆనందముగా నిర్వహించి, మన గృహములను పునీతం గావించుకుందాం.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్